కేదారగౌళ

మీరు సాక్షి మీరు సాక్షి మే మేమీ వనలేము
చేరి చూడరమ్మ వీని చెల్లుబడి యమ్మా ॥ పల్లవి ॥

పిన్నవాఁడు విద్ర వోఁగ పెనది కూఁకటతోడ
పన్ని లేఁగతోఁకఁ గూడ బంధించి కట్టె
పున్నతిఁ దొలఁగ వాని వొళ్లెల్లా దోఁగిపోయ
కన్నెలార యీకృష్ణుఁ గంటిరటరమ్మా ॥ మీరు ॥

లేఁగల నన్నిటి నేము లేవక తొల్లి విడిచె
మూఁగి అవులఁబేయలు మొగిఁ గలయ
ఆఁగి పట్టఁ బోతేను అప్పుడే తా గడె వెట్టి
రాఁగతనాన నున్నాఁడు రాచబలుపమ్మా ॥ మీరు ॥

వారము నేసేమనుచు వడి నింటివారమెల్లా
కూరలు [౧] పాళాలు దొంతిఁగూడఁబెట్టితే
ఆరగించ వేలుపుల అలికి పూసి కుడిపీ
కూరిమి శ్రీవేంకటాద్రి గోవిందుఁ డమ్మా ॥ మీరు ॥ 166

రేకు 139 భూపాళం

ఇదివో మా యింట నేఁడు యింత సేసెఁ గృష్ణుఁడు
అదివో మా యింటాను యింత సేసెఁ గృష్ణుఁడు ॥ పల్లవి ॥

గంట వాఁగకుండా నిండఁ గసవు దురిగి మా-
యింటివారు నిద్దిరించ నిల్లుచొచ్చెను
అంటివచ్చి పొకదూడ అవూరి మేసితేను
గంట గణగణ వాఁగె గక్కన మేల్కంటిమి ॥ ఇది ॥

---

[౧]. పాళాలు=పాయసములు కావచ్చు.

దేసాళం

ఎన్నిపాట్లఁ బడ్డాను యెవ్వరికిఁ జెప్పినాను
పన్ని నీముద్రలఁగాక పాపము వోయీనా ॥ పల్లవి ॥

కందువ నీపాదాలపైఁ గట్టిపెట్టినఁగాక
సందులదూరేమనసు చక్కనుండీనా
సందలేక యేప్రొద్దు నిన్నే కొలచినఁగాక
తుందుడుకునిమాయ తొలఁగిపోయీనా ॥ ఎన్ని ॥

వుడివోనిరుచులు నీ కొప్పగించినఁగాక
బడిఁ బంచేంద్రియములు వాయనిచ్చీనా
జడియక నే నీకు శరణుచొచ్చినఁగాక
వాదటలో కామక్రోధా లుడిగిపోయీనా ॥ ఎన్ని ॥

విక్కపునాకర్మములు నీకొరకునైనఁగాక
యిక్కడ నేఁ జేసేటిహింస మానీనా
పక్కన నలమేల్మంగపతివి శ్రీవేంకటేశ
అక్కర నీకు మొక్కక అజ్ఞానము వోయీనా ॥ ఎన్ని ॥ 354

నాట

౧వాఁడెవో ప్రహ్లాదవరదుఁడు
౨వాఁడె వో భక్తవత్సలుఁడు ॥ పల్లవి ॥

కోరదవదలతోడ కోటిసూర్యతేజముతో
హారకేయూరాదిభూషణాంబరాలతో
చేరి బ్రహ్మాదులెల్లాను సేవలు సేయఁగాను
మేరమీరినశిరులమేడలో వున్నాఁడు ॥ వాఁడె ॥

౧, ౨. 'వాఁడివో' రేకు. దగ్గరగా చేతితో చూపినట్లు రేకు పాఠము కావచ్చు.

నాలికకుఁ జవి యైతే నమలుచే సహజము
నాలి అభోజ్యపువింద నాకుఁ దినేమి
మూల వాసనగొనేది ముక్కుకు సహజము
జోలిబంధములు నన్నుఁ జుట్టఁగఁ జొచ్చేది ॥పిసె॥

కాయము కాయముపొంతఁ గరఁగుచే అగుణము
సేయనిచేఁతలు నాపైఁ జెప్పఁ జొచ్చేది
యీయెడ శ్రీవేంకటేశ యిన్నిటిలో నన్నుఁ బెట్టి
పాయక నాలో మందుపు పట్టఁగఁ జొచ్చేది ॥పిసె॥ 398

లలిత

ఇదివో వున్నార మింతట నంతట
వెదకి కదియకుమీ విష్ణునిమాయ ॥పల్లవి॥

హరిదాసులము హరికింకరులము
కరివరదునివిడెంగరులము
యిరవెఱిఁగితివనక యెఱఁగననక
సరి మాగురుతిది సర్వేశుమాయ ॥ఇది॥

హితులము శరణాగతులము కేశవ—
వ్రతులము వైష్ణవమతులము
గతి నినుఁ బాసితి కడు నీఁక మామీఁద
తతి దయమరవకు దైవముమాయ ॥ఇది॥

శ్రీవైష్ణవులము శ్రీవేంకటపతి
భావింప నితనిపరికరము
యీవలనావల నిహపరములకును
తోవదొలఁగుమీ తొలిఁదొలి మాయ ॥ఇది॥ 399

## బౌళి

మొక్కెద మిదివో మూఁడు మూర్తులను
వొక్కరూపమై వొనరెఁ జక్రము ॥ పల్లవి ॥

చెండినరావణుశిరో[౧]మాలికల
దండలపూజల తఱచుగను
మెండుగఁ గంసుని మెదడు గంధముగ
నిండ నలఁదుకొని నిలిచెఁ జక్రము ॥ మొక్క ॥

చించి [౨]హిరణ్యకసిపు పెనురక్తపు-
అంచ నర్ఘ్యపాద్యమ్ములను
పంచజనఘనకపాలపు బెముకను-
పంచవాద్యములఁ బరగుచక్రము ॥ మొక్క ॥

బలుమధుకైటభప్రాణవాయువుల
అలరిననైవేద్యంబులను
యెలమిని శ్రీవేంకటేశుహస్తముల
వెలసి నిలిచె నిదే విజయచక్రము ॥ మొక్క ॥ 516

## సాళంగం

చేకొంటి నిహమే చేరినపరమని
కైకొని నీ విందు కలవేకావ ॥ పల్లవి ॥

జగమునఁ గలిగినసకలభోగములు
తగిననీప్రసాదములే యివి
అగపడునేఁబదియక్షరపంక్తులు
నిగమగోచరపునీమంత్రములే ॥ చేకొం ॥

---

౧. మాలికలు=వరుసలే మో?   ౨. 'హిరణ్య....పాద్యమ్ములను' వరకుగల సమస్తపదములో 'అంచ' అను-పదము ఇముడ్చుట వింత.

| సంకీర్తనమొదలు | రాగము | సంకీర్తనసంఖ్య |
|---|---|---|
| అన్నియును హరి | బౌళి | 75 |
| అనుచు దేవ | సాళంగనాట | 154 |
| అనుచు విద్దతు | రామక్రియ | 14 |
| అనుచు లోక | పాడి | 111 |
| అపరాధి | భూపాళం | 326 |
| అప్పుఁడు | శంకరాభరణం | 50 |
| అప్పుడు | భూపాళం | 117 |
| అయ్యోనేనేకా | లలిత | 80 |
| అయ్యోమాయ | భైరవి | 12 |
| అయ్యోవారి | రామక్రియ | 33 |
| అరుదరుదు | మాళవి | 429 |
| అరుదు | భైరవి | 321 |
| అల్పశక్తి | శ్రీరాగం | 390 |
| అవధారు | లలిత | 295 |
| అవియటు | అలిత | 76 |
| అవియు | గుండక్రియ | 416 |
| అహోబలేశ్వరుఁడ | నాట | 112 |
| అహోబలేశ్వరు | సాళంగనాట | 243 |
| అతఁడే యజ | ముఖారి | 237 |
| అతఁడే విష్ణుండ | భైరవి | 319 |
| అటవిఁ బో | రామక్రియ | 499 |
| అతవిమూలమే | లలిత | 362 |
| అతురబందు | గౌళ | 277 |
| అనతియ్యఁగ | సామంతం | 301 |
| అమీఁది | సాళంగనాట | 37 |
| అరసి | సామంతం | 370 |

